పత్రికాప్రకటన కాకినాడ, 6.1.2018

జన్మభూమి-మావూరు 5కె రన్‌లో పాల్గొన్న మంత్రి యనమల

ఆరోగ్య, ఆనందాలు వెల్లివిరిసే చైతన్య సమాజ సాధనే ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు.

ఆదివారం ఉదయం 6వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం 5వ రోజు కార్యక్రమాల్లో భాగంగా స్థానిక రాజాట్యాంక్, వివేకానంద పార్కు నుండి మెయిన్ రోడ్, దేవాలయం వీధుల మీదుగా మరల రాజాట్యాంక్ వరకూ 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు హాజరై జండా ఊపి పరుగును ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, నగర మేయర్ సుంకర పావని, జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున రాజాట్యాంకు నుండి టూటౌన్ సెంటర్ వరకూ ఈ పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రజల సంతృప్తి, సంతోషాలే నిజమైన సమాజ అభివృద్ధి సూచికలని, వాటిని ప్రతి ఒక్కరికీ అందిచడమే రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మౌళిక లక్ష్యమన్నారు. ఈ సంక్షేమ ఫలాలను ఆస్వాదించేందుకు, కుటుంబ,సమాజ అభివృద్ధి కృషిలో చురుకుగా భాగస్వామ్యం వహించేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు కోరారు. కుల,మత భావనలు లేని సమాజంలో అందరూ ఆరోగ్యంతో జీవించాలనే నినాదంతో జన్మభూమి-మావూరు 6వ విడత కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 5కె రన్ లను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలందరినీ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో నడక, పరుగు, వ్యాయామం, యోగ అంశాలను దైనందిన అలవాటుగా మలచుకోవాలని కోరారు. స్మార్ట్ సిటీ ప్రోజెక్ట్‌లో భాగంగా కాకినాడ నగరంలో వాకింగ్ ట్రాక్‌లతో పార్కులు, ఓపెన్ ఎయిర్ జిమ్‌లు, క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడం జరిగిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని మంత్రి యనమల కోరారు.

5కె రన్‌లో పురుష, మహిళా విభాగాలలో విజేతలకు మొదటి బహుమతి 3వేలు, రెండవ బహుమతి 2వేలు, మూడవ బహుమతి వెయ్యి రూపాయలు ప్రకటించగా, పురుష విభాగంతో యు.రమేష్, ఎస్.కిషోర్, పి.లావణ్యకుమార్ వరుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచారు. అలాగే మహిళా విభాగంలో డి.శ్రీదుర్గ, కె.సుస్మిత, యం.సుప్రియ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. విజేతలకు నగర మేయర్ సుంకర పావని, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావులు బహుతులను అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కాలా సత్తిబాబు, మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, సెట్రాజ్ సిఈఓ ఎస్.మల్లిబాబు, డిఎస్‌పిలు రవివర్మ, సత్యన్నారాయణ, కార్పొరేటర్లు, పురప్రముఖులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)